ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

వామపక్ష తీవ్రవాదం - అజ్ఞాత తీవ్రవాదులు - లొంగిపోయిన / అరెస్టు కాబడిన/ పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల సంఘటనలలో మరణించిన తీవ్రవాదుల విషయంలో నగదు ప్రోత్సాహకాల క్రింద రూ. 15 లక్షలు - మంజూరు - ఉత్తర్వులు – జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి. II) శాఖ

***

జి.ఓ. ఆర్.టి. సంఖ్య .232 తేది 01-02-2019

ఈ క్రింది వాటిని చదవండి:-

1) జి.ఓ. ఎం. ఎస్. సంఖ్య 614, సాధారణ పరిపాలన (ఎస్.సి.ఏ) శాఖ, తేది, 11.12.2012.
2) మెమో. సంఖ్య 138/ఎస్.సి.ఏ/ఏ1/2012-12, సాధారణ పరిపాలన (ఎస్.సి.ఏ) శాఖ, తేది 11.12.2012.
3) ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ డైరెక్టర్ జనరల్ గారి లేఖ C.No. 848/E4 SIB/AP, 2018, తేది 27.12.2018.
4) జి.ఓ. ఆర్.టి. సంఖ్య 123, ఆర్థిక (ఎఫ్.ఎం.యూ.-జి.ఏ.డి-ఐ) శాఖ, తేది 29.01.2019.

****

ఉత్తర్వు:

పై ఒకటవ నిర్దేశంలో, అజ్ఞాత సి.పి.ఐ. (మావోయిస్టులు) మరియు ఇతర నిషేధిత సంస్థలకు చెందిన వామపక్ష తీవ్రవాదులపై నగదు ప్రోత్సాహకాలను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది. పై రెండవ నిర్దేశంలో, 335 మందితో కూడిన అజ్ఞాత తీవ్రవాదుల జాబితాను ప్రభుత్వం ఆమోదించినది.

2. పై మూడవ నిర్దేశంలో, లొంగిపోయిన/అరెస్టు కాబడిన/పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల సంఘటనలలో మరణించిన ఎనిమిది మంది సి.పి.ఐ. (మావోయిస్టు) తీవ్రవాదుల జాబితా పంపుతూ, వారి విషయంలో, అమలులోవున్న ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం, పార్టీలో వారి శ్రేణి ననుసరించి నగదు ప్రోత్సాహకాలు క్రింద రూ. 15 లక్షల రూపాయలను మంజూరు చేయవలసినదిగా ఆంధ్ర ప్రదేశ్ పోలీసు డైరెక్టర్ జనరల్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

3. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు డైరెక్టర్ జనరల్ పంపిన ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించిన మీదట సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ, ఈ ఉత్తరువుకు జతపరచబడిన జాబితాలో పేర్కొన్న లొంగిపోయిన/అరెస్టు కాబడిన/పోలీసులతో జరిగిన ఎదురు కాల్పుల సంఘటనలలో మరణించిన ఎనిమిది మంది సి.పి.ఐ. (మావోయిస్టు) తీవ్రవాదుల విషయంలో, అమలులోవున్న ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం, పార్టీలో వారి శ్రేణి ననుసరించి నగదు ప్రోత్సాహకాలు క్రింద రూ. 15 లక్షల రూపాయలను మంజూరుచేస్తూ ప్రభుత్వం ఇందుమూలంగా ఉత్తరువులు జారీచేసినది.

4. పై మూడవ పేరాలో మంజూరుచేసిన మొత్తాన్ని "ఎంహెచ్ 2235- సాంఘిక భద్రత మరియు సంక్షేమము – 60 - ఇతర సాంఘిక భద్రత మరియు సంక్షేమ కార్యక్రమములు - ఎంహెచ్ 200- ఇతర కార్యక్రమాలు - ఎస్.హెచ్. (21)- లొంగిపోయిన తీవ్రవాదులకు పునరావాసం - 310- సహాయక గ్రాంట్లు - 312- ఇతర సహాయక గ్రాంట్లు" అనే పద్దుకు ఖర్చు రాస్తూ, పై నాలుగవ నిర్దేశంలో ఆర్థిక శాఖ విడుదలచేసిన బి.ఆర్.ఓ. నుండి భరించవలయును.

5. పై మూడవ పేరాలో మంజూరు చేసిన మొత్తాన్ని డ్రా చేసి, అమలులో వున్న ఉత్తరువులు లేక నియమాల మేరకు సంబంధితులకు చెల్లించుటకు అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్, ఇంటలిజెన్స్ వారికి అధికార మివ్వడమైనది.

6. ఈ ఉత్తరువును ఆర్థిక (FMU-GAD.I) శాఖ తమ యు.ఓ. No. PMU0PC/4/2019-FMU.GAD.1, తేది 30.01.2019 ద్వారా ఇచ్చిన సమ్మతితో జారీచేయడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారి ఉత్తరువుల మేరకు మరియు వారి పేరిట)

శ్రీకాంత్ నాగులాపల్లి
ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

ఈ క్రింది వారికి:
ఆంధ్ర ప్రదేశ్ పోలీసు డైరెక్టర్ జనరల్, మంగళగిరి.
అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్, ఇంటలిజెన్స్, విజయవాడ.
వేతన & ఖాతాల అధికారి, విజయవాడ.
దీని ప్రతి:
అకౌంటెంట్ జనరల్, ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.
ఆర్థిక (FMU-GAD.I) శాఖ.

//ఉత్తరువుల మేరకు పంపడమైనది//

విభాగాధికారి (ఎస్.సి.)